# Release of Poster- Indian Freedom  Fighters

## స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన

**దొడ్డిపల్లె(పీలేరు గ్రామీణ), న్యూస్‌టుడే :** మండలంలోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24న స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన నిర్వహిస్తామని ప్రిన్సిపల్ శ్రీరాములు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఇదే కళాశాలలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతికి చెందిన వే ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన మహనీయుల చిత్రపటాలను ప్రదర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పైడి అంకయ్య, అధ్యాపకులు ఎంఎండీ అలీ బాషా, కిశోర్‌కుమార్‌రెడ్డి, డాన్సు మాస్టర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



**గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ శ్రీరాములు, డాక్టర్ పైడి అంకయ్య తదితరులు**

## 24న స్వాతంత్ర సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు



పీలేరు, జనవరి 21 ప్రభాతవార్త:

పీలేరులోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24వ తేదీ శుక్రవారం స్వాతంత్ర సమరయోధుల ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. తిరుపతికి చెందిన 'వే' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని, స్వాతంత్ర్య సామరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలపడం, జాతీయ భావాన్ని పెంపొందిం చడమే ఈ ప్రదర్శన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంకయ్య మంగళవారం ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు మహ మ్మద్‌ఆలి, కిషోర్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## Congratulating to the Winner of the State Master Athlete Championship

### రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ విజేతకు అభినందనలు



పీలేరు, జనవరి 22 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన పీలేరు సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్నఎ. చంద్రబాబును బుధవారం ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు అభి నందించారు. విశాఖపట్నంలో ఈ నెల 18,19వ తేదీలలో జరిగిన 39వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో 800 మీటర్లు, 1500 మీటర్లు, 5కి.మీ. పరుగుపందెంలలో రెండవ స్థానంలోనిలిచి మూడు రజక పథకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## Exhibition of Portraits of Fighters

### ఆకట్టుకున్న సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన



సమరయోధుల చిత్రపటాలను తిలకిస్తున్న విద్యార్థులు

పీలేరు, జనవరి 24: నేటి విద్యార్థుల దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పీలేరులోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు పేర్కొన్నారు. తిరుపతిలోని 'వే' ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలను సదా స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో 'వే' ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పైడి అంకయ్య, కళాశాల అధ్యాపకులు రాజారామ్మోహన్‌రెడ్డి, అల్లావుద్దీన్, డాక్టర్ వెంకటరామయ్య, చంద్రబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, 'షీ' సంస్థ అధ్యక్షురాలు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

### గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్‌కు సముచిత స్థానం కల్పించాలి

పీలేరు టౌన్, జనవరి 24: గణతంత్ర వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌కు సముచిత స్థానం కల్పించాలని జిల్లా మాలమహానాడు నాయకులు జిల్లా కలెక్టర్ భరత్‌గుప్తాకు విజ్ఞప్తి చేశారు. పీలేరుకు చెందిన మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల ధరణీకుమార్ నేతృత్వంలో పలువురు మాలమహానాడు నాయకులు శుక్రవారం చిత్తూరులో జిల్లా కలెక్టర్‌ను కలిశారు.

ఆంధ్రజ్యోతి ABN Sat, 25 January 2020
https://epaper.andhrajyothy.com/c/48312963

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**పీలేరు రూరల్:** విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శ్రీరాములు అన్నారు. శుక్రవారం స్థానిక కళాశాల ఆవరణలో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతే దేశ అభివృద్ధికి మూల స్తంభాలని తెలిపారు. పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, అధ్యాపకుల పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీరాములు**

Sat, 25 January 2020
https://epaper.sakshi.com/c/48313151

# స్వాతంత్ర్య వీరుల త్యాగ ఫలమే నేటి మనస్వేచ్ఛ

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు



పీలేరు, జనవరి 24 ప్రభాతవార్త

దేశాన్ని బానిసత్వ సంకెళ్ళనుండి విముక్తి కలిగించేందుకు ఎంతోమంది

స్వాతంత్ర సమరవీరుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వతంత్రం అని పీలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు అన్నారు. శుక్రవారం స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరి త్యాగాలను స్మరించుకుంటూ వాటిని రేపటి తరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైఉందన్నారు. ఈ కార్యక్రమానికి అంకు రార్పణ చేసిన వే ఫౌండేషన్ వ్యవస్థాఫక అధ్యక్షులు పైడి అంకయ్యను ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర, బాలికలు, శ్రీచైతన్య,శ్రీమేధ,ప్రియదర్శిని, కాకతీయ కళాశాలలకు చెందిన విద్యా ర్థులు ఫొటోప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అల్లా వుద్దీన్, రాజారామ్మోహన్‌రెడ్డి, వెంకట్రమణయ్య, కరస్పాండెంట్‌లు నాగార్జున, బాలక్రిష్ణ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

Sat, 25 January 2020
https://epaper.vaartha.com/c/48314014



స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనను తిలకిస్తున్న ప్రిన్సిపల్ శ్రీరాములు, నిర్వాహకులు

# స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన

**దొడ్డిపల్లె(పీలేరు గ్రామీణ), న్యూస్‌టుడే:** స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మహనీయులపై ప్రతి విద్యార్థి కృతజ్ఞతాభావం పెంపొందించుకోవాలని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు అన్నారు. శుక్రవారం కళాశాలలో తిరుపతికి చెందిన వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పైడి అంకయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన నిర్వహించారు. 200 ఏళ్ల ఆంగ్లేయుల పాలన నుంచి భారతీయులను విముక్తి చేయడానికి చేసిన పోరాటాల్లో ప్రాణత్యాగాలు చేసిన ప్రధానమైన 50 మంది మహనీయుల చిత్రపటాలను ఇక్కడ ఉంచారు.

# Voter Registration

గురువారం 23 జనవరి 2020

## పీలేరు

### మస్తాన్ మృతికి సంతాపం

**పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే :గుండెపోటుతో** మంగళవారం మృతి చెందిన తెదేపా నాయకుడు శివరామపురం మస్తాన్ మృతదేహాన్ని తెదేపా నాయకులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, కోటపల్లె బాబు, రెడ్డిబాష, కంభం భాస్కరరెడ్డి, సుబాష్ బుధవారం సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# ఓటరుగా నమోదు పౌరుడి విధి

- ఓటు హక్కు వినియోగంతోనే మంచి పాలకులు
- 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన సదస్సు

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రజాస్వామ్యంలో పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం విధిగా భావించాలని పీలేరు ఉప తహసీల్దార్ మురాషావలి అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగ ఆవశ్యకం'పై విద్యార్థులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, ఆ పౌరులే భావిభారత నేతలవుతారన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా గుర్తింపు పొందాలంటే తొలుత ఓటరుగా నమోదుకావాలని ఆయన కోరారు. ఆరు నెలల కిందట దేశవ్యాప్తంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాల్లో 50 శాతానికి మించి పోలింగ్ నమోదు కాకపోవడం విచారకరమన్నారు. మంచి పరిపాలనతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు కావాలంటే ఓటే అనే వజ్రాయుధంతోనే సాధ్యమవుతుందనే భావన విద్యార్థుల్లో రావాలని ఆయన హితవు పలిపారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ ఎస్ఎండీ అలీబాషా మాట్లాడుతూ 'గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పోలింగ్ నమోదు అవుతోంది, అదే పట్టణం, నగరాల్లో 60 శాతం మాత్రమే నమోదు అవుతుండడం బాధాకరం'అని చెప్పారు. చదువుకున్న వారికంటే చదువు లేనివారే బాధ్యతను గుర్తెరిగి ఓటరుగా నమోదవుతూ, ఓటుహక్కును వినియోగించుకొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన గుర్తుచేశారు. అర్హులు ఓటరుగా నమోదు చేసుకుని ఇతరులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఆయన చెప్పారు. ఆర్ఐ ఖాదర్ మాట్లాడుతూ ఓటరుగా నమోదుకు ఫారం-6, చేర్పులకు ఫారం-7, చిరునామా మార్పుకు ఫారం- 8 ద్వారా చేసుకునే అవకాశముందని వెల్లడించారు. అందుబాటులో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో దరఖాస్తులు లభిస్తాయని ఆయన చెప్పారు. ఎన్‌వీఎస్ యాప్ ద్వారా చరవాణి సహాయంతోనూ ఓటరుగా నమోదు కావచ్చని ఆయన సూచించారు. చదువుకోవడం ఎంత ముఖ్యమో ఓటరుగా నమోదు అవడం అంతే ప్రధానమని అధ్యాపకుడు చంద్రబాబు చెప్పారు. అధ్యాపకులు అల్లాఉద్దీన్, వెంకట్రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



సదస్సులో మాట్లాడుతున్న ఉప తహసీల్దార్ మురాషావలి



హాజరైన విద్యార్థులు

### చైతన్యవంతం కావాలి



రాజకీయాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతోంది. ఈ క్రమంలో విద్యార్థినులుగా బాధ్యతతో వ్యవహరించి ఓటరుగా నమోదై సాటి మహిళలకు ఆదర్శంగా నిలవాలి. మంచి నాయకుణ్ని ఎన్నుకోవాలంటే ఓటు అనే ఆయుధమే మూలమని గుర్తించి సద్వినియోగం చేసుకుంటాం. **-జ్ఞానాంజలి, విద్యార్థిని**

### యువతతోనే మార్పు సాధ్యం



వ్యవస్థలో మార్పును తీసుకొచ్చే సత్తా యువతకే సాధ్యమవుతుంది. అభివృద్ధి, సంక్షేమ రాజ్యాలు రావాలంటే ఓటు హక్కుతోనే సాధ్యం. ఇది జరగాలంటే తొలుత ఓటరుగా నమోదు అవడమే మనందరి బాధ్యత. వందశాతం ఓటరుగా నమోదైతే దేశాభివృద్ధి బాగుంటుంది. **-గణేష్, విద్యార్థి**

### ఓటింగ్ శాతం పెరగాలి



ఎన్నికలు ఏవైనా సరే. ఓటింగ్ శాతం పెరగాలి. ఇలా జరగాలంటే తొలుత ఓటరుగా నమోదు కావాల్సిన బాధ్యత ఉంది. అర్హులందరం ఓటరుగా నమోదై వంద శాతం ఓటింగ్‌లో పాల్గొంటేనే సమర్థ పాలకులను ఎన్నుకునే అవకాశముంటుంది. మంచి నేతలతో అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరుతాయి. ఇదే విషయాన్ని గుర్తించి విద్యార్థిలోకం సమష్టిగా ఓటరుగా నమోదు కావాలి. **-రెడ్డిశేఖర్, విద్యార్థి**

### అవగాహన కలిగింది



ఈ సదస్సు ద్వారా ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యాలయాలకు వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశం ఉందని తెలిసింది. ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకుంటాను. ఈ విషయాన్ని స్థానికులకు తెలియజేస్తా. **-అర్షియా, విద్యార్థిని**

## Republic Day Celebrations News

కాలం వీరు బాగానే జీవనం

ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఆమోదమే గణతంత్ర విశిష్టత

'ఈనాడు'తో తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యావంతులు · నేడు గణతంత్ర దినోత్సవం

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** 200 ఏళ్ల ఆంగ్లేయుల పాలన నుంచి 1947లో దేశానికి విముక్తి కలిగినా.. 1950 దశకంలోనే భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్ర్య దేశం గణతంత్ర దేశంగా అవతరించింది. 1950 జనవరి 26న భారత్ అవతరించింది. ఇక్కడ కుటుంబ పాలన అనే పదాన్ని పక్కన పెట్టి గణతంత్ర, ప్రజాస్వామ్యం అవమల్లోకి వచ్చిన దినం. దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇది కేవలం సాధారణ సెలవుగానే పరిగణిస్తూ సరదాగా సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనే కాలక్షేపం చేస్తుంటారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చుసి ప్రాణాలనే తృణప్రాయంగా స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప మహనీయులను ఎంత మంది స్మరిస్తున్నారు..? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించుకుంటున్నారు..? స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవాలపై విద్యార్థులు, యువతకు అవగాహన ఎంత..? పరిశీలిస్తే సింహభాగం మందికి ఈ రెండు వేడుకలపై అంతంత మాత్రమే అవగాహన ఉందనే చెప్పాలి. గణతంత్ర దినోత్సవం జెండా పండుగే కాకుండా సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిన రోజుగా భావించాలి. దీనికనుగుణంగా పాలన జరిగే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని పలువురు మేధావులు, విద్యావంతులు, న్యాయవాదులు, విద్యార్థులు 'ఈనాడు'తో వారి అభిప్రాయాలను పంచుకున్నారు.



### అంబేడ్కర్ కృషి ఫలితమే



స్వాంతంత్ర్య భారతదేశంలో పరాయి పాలనకు లోబడకుండా స్వతాహాగా ప్రభుత్వాల ఏర్పాటుకు ఒక రాజ్యాంగం అవసరం ఏర్పడగా అప్పటి పాలకులు ఈ బాధ్యతను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు అప్పజెప్పడంతో ఆయన ముసాయిదా కమిటీలో 389 మందికి అధ్యక్షత వహించి 2 సం.11 నెలల 18 రోజులు శ్రమించి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించారు. ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో పూర్తి స్వతంత్రులై జరుపుకొనేదే గణతంత్ర దినోత్సవం.

**- డాక్టర్ చంద్రయ్య, విశ్రాంత అచార్య, పీలేరు**

### పార్టీల్లో ప్రజాస్వామ్యం రావాలి



అంబేడ్కర్ కృషి ఫలితంగా దేశానికి రాజ్యాంగం సిద్ధించింది. దీన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకొచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం. 'గణ' అంటే ప్రజలు, 'తంత్ర' అంటే ఎన్నుకోవడం. రాజ్యాంగం ద్వారా రాజరిక పాలన కాకుండా ప్రజల చేత పాలకులను ఎన్నుకునే అవకాశం దేశానికి వచ్చిందనే విషయాన్ని ప్రతి పౌరుడూ గుర్తించాలి. రాజకీయ పార్టీల్లో ప్రజాస్వామ్యం వస్తే ప్రజలే పాలకులవుతారు, పాలకులే ప్రజలవుతారు.

**- ఆదిశేఖర్‌రెడ్డి, డిగ్రీ అధ్యాపకుడు, పీలేరు**

### రాజకీయ లింగ వివక్షకు తావులేకుండా



భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో రాజరిక పాలనకు చరమగీతం పడింది. రాజకీయంగా ఎలాంటి లింగ విక్షణ లేకుండా స్త్రీ, పురుషులు సమానంగా ప్రజల చేత ఎన్నుకునే వెసులుబాటు కలిగింది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో సమానత్వంతో పాటు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలసి జీవించే అవకాశం అందరికీ దక్కింది. భారత ప్రజలమైన మనందరం బాధ్యతాయుత పౌరులుగా రాజ్యాంగానికి కట్టుబడి మసులుకోవాలి.

**- చంద్ర, అధ్యాపకుడు, కంభంవారిపల్లె**

## Sun Salutation Program

# రేపు సామూహిక సూర్యనమస్కార కార్యక్రమం

పీలేరు టౌన్, జనవరి 30: రథసప్తమి సందర్భంగా సామూహిక సూర్యనమస్కార కార్యక్రమం నిర్వహించనున్నట్లు పతంజలి సంస్థకు సంబంధించిన పీవీఎస్ లక్ష్మి తెలిపారు. సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## Principal in Imparting Awareness to Intermediate Students

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు

పీలేరు, జనవరి 29: పీలేరులోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శ్రీరాములు అన్నారు. పీలేరులోని ప్రభుత్వ జూనియర్ బాలుర, బాలికల కళాశాలల్లో బుధవారం జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని మౌళిక వసతులు అందుబాటులో ఉన్నాయని, విశాలమైన క్రీడామైదానం కూడా ఉందన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని, ఏకాగ్రత ఉంటే ఉన్నత విద్యను అభ్యసించడం కష్టమేమీ కాదన్నారు. జనరల్ నాలెడ్జి, స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంకటనాథరెడ్డి, వెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు అల్లావుద్దీన్ సాహెబ్, శ్రీనివాసులు రెడ్డి, కుళ్లాయప్పస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Thu, 30 January 2020 https://epaper.andhrajyoth

164ఆదర్శ విద్యాలయాలు రోజుల్లో ప్రారంభమవుతుందని వివరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోండి

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మౌలిక వసతులతో కూడిన కళాశాల పక్కా భవన సముదాయం, విశాలమైన ఆట స్థలాలు, అధునాతన ప్రయోగ శాలలు ఉంటాయన్నారు. వీటితో పాటు డిజిటల్ తరగతులు, జేకేసీ ఆధ్వర్యంలో క్రమంతప్పకుండా ప్రాంగణపు ఎంపికలు నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులకు వసతిగృహ సౌకర్యం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు వెంకటరెడ్డి, వెంకటనాథరెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ శ్రీరాములు

డిస్కం డైరెకర్‌గా కళాధర్‌రావు బాధ్యతలు

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోనే నాణ్యమైన విద్య

**పీలేరు రూరల్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేస్తున్నట్లు సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీ. శ్రీరాములు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర, బాలికల కళాశాలల్లో ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు బుధవారం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వసతులు, బోధనపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపాలన్నారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ప్రలోభాలకు లోనుకాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంకటరెడ్డి, వెంకటనాథరెడ్డి, అధ్యాపకులు బాలకృష్ణారెడ్డి, అల్లావుద్దీన్ సాహెబ్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
Thu, 30 January 2020
https://epaper.sakshi.com/c/48472617